క్లుప్తంగా

ఉగాది శుభాకాంక్షలు


నిసార్‌అహ్మద్

మదనపల్లె : ఉగాది పర్వదినం సందర్భంగా మదనపల్లె నియోజక వర్గ ప్రజలకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది... తెలుగులోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ... కొత్త లక్ష్యాలకు, ఆలోచనలకు, ఉజ్వల భవిష్యత్తుకు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలన్నారు. ప్రజలకు అన్నీ శుభాలే జరిగి, సమృద్ధిగా వానలు కురిసి..పంటలు బాగా పండి రైతులకు మేలు జరగాలని ఆకాంక్షించారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు


చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం: ఈ ఏడాది ఉగాది పండుగ పీలేరు నియోజకవర్గంలోని ప్రజలు, రైతుల జీవితాలల్లో నూతన వెలుగులు నింపాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ప్రజలకు, వైఎస్సార్‌సిపి నాయకులకు, కార్యకర్తలకు ఆయన శ్రీ క్రోధినామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చొరవతో నిరుపేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందాలని ఆకాంక్షించారు.

చలివేంద్రం ప్రారంభం

పీలేరురూరల్ : స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. సోమవారం తహసీల్దార్ మహబూబ్‌బాషా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో కార్యాలయానికి వచ్చే అధికారులకు, సమస్యపై వచ్చే ప్రజలకు దాహార్తి తీర్చడమే లక్ష్యంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీటీలు కిరణ్, సుబ్రమణ్యం, ఆర్‌ఐ చాణక్య తదితరులు పాల్గొన్నారు.

20 లీటర్ల సారా స్వాధీనం

నిమ్మనపల్లె : సారా విక్రయిస్తున్న మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ సి.లోకేష్ రెడ్డి తెలిపారు. నిమ్మనపల్లె పంచాయతీ నాగులయ్యగారిపల్లెలో సారా విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. నాగులయ్య గారి పల్లెకు చెందిన ఈశ్వరమ్మ(40) సారా విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు. ఆమె వద్ద నుంచి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితురాలి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది రాజేష్,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగింపు

పీలేరు : మండలంలోని గూడరేవుపల్లె పంచాయతీ పరిధిలో సర్వే నెంబరు 760లో అక్రమ నిర్మాణాలు తొలగించినట్లు తహసీల్దార్ మహబూబ్‌బాషా తెలిపారు. పీలేరు పట్టణం తిరుపతి రోడ్డులోని కంకరఫ్యాక్టరీ లేఅవుట్ మార్గంలో చర్చి పక్కన ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టినట్లు అందిన ఫిర్యాదుతో పరిశీలించినట్లు చెప్పారు. అక్రమ కట్టడాలు జేసీబీతో తొలగించారు. ఎవరైనా ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వీఆర్వో రవి పాల్గొన్నారు.

దీలు, బోనాలు సమర్పణ

మదనపల్లె సిటీ: స్థానిక నీరుగట్టువారిపల్లెలో వెలసిన శ్రీ చౌడేశ్వరి ఆలయంలో సోమవారం జ్యోతి ఉత్సవాల్లో భాగంగా మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారి దీలు, బోనాలు సమర్పించారు. మెయిన్ రోడ్డు నుంచి బోనాలను తలపై పెట్టుకుని మేళాతాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఆలయం ఎదుట అమ్మవారికి దీపాలు వెలిగించి పూజలు చేశారు. జ్యోతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని అలంకరించారు. అమ్మవారికి దీలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయండి

- పంచాయతీల వారీగా సమీక్ష
- అందరూ కలిసికట్టుగా పనిచేయాలి
- రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి


రామసముద్రం: మాట్లాడుతున్న ఎంపీ మిథున్ రెడ్డి

రామసముద్రం : వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి కంచుకోటగా ఉన్న రామసముద్రం మండలంలో ఈసారి జరిగే ఎన్నికల్లో... గతం కంటే భారీ మెజార్టీ తీసుకురావాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సూచించారు. సోమవారం రామసముద్రం మండలంలోని మినికి గోకుల్ కళ్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. మండలంలో ఉన్న 19 గ్రామ పంచాయతీలకు సంబంధించి నాయకులు, సర్పంచ్, ఎంపీటీసీ, ఉప సర్పంచ్, గ్రామ సచివాలయకన్వీనర్‌లు బూత్ కమిటీ సభ్యులతో వేర్వేరుగా సమీక్ష నిర్వహించారు. ప్రతి పంచాయతీలో నెలకొన్న సమస్యలు, పార్టీ పరంగా నెలకొన్న విభేదాలు స్థానిక నాయకులు ద్వారా ఎంపీ అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు. జరిగే వరకు విభేదాల పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ ఎన్నికలు వైఎస్ఆర్ సీపీకి ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయని, మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని చూడాలన్నారు. అయితే రామసముద్రం మండలం అన్ని విధాలుగా అభివృద్ధికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 2014, 2019 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి రామసముద్రం మండలం నుండి 5వేల నుంచి పదివేల వరకు మెజార్టీ వచ్చిందని, ఇదే మెజార్టీని వచ్చే ఎన్నికల్లో తెప్పించాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ కుసుమకుమారి, జెడ్పీటీసీ సిహెచ్ రామచంద్రారెడ్డి, కౌన్సిలర్ జింకా వెంకటాచలపతి, సింగిల్ విండో అధ్యక్షులు కేశవరెడ్డి, కన్వీనర్ నందకిషోర్ రెడ్డి, మాజీ కన్వీనర్ భాస్కర్ గౌడ్, నాయకులు కష్టారెడ్డి, ప్రకాష్, జయరామిరెడ్డి, వైస్ ఎంపీపీలు రమణారెడ్డి, గంగాధర్ నాయుడు, చిప్పిలి జగన్నాథ రెడ్డి, దొడ్డిపల్లి ఆనంద, గెవన్న, సదుం రవీంద్రనాథ్, హైదర్, శ్రీనివాసులు, గబ్బూరి సుదర్శన్, జింకల శ్రీనివాసులు, సర్పంచ్ రెడ్డప్ప నాయుడు, రాధారెడ్డి, శివ, సుబ్బారెడ్డి, రమణప్ప, తిమ్మయ్య, సాయిశేఖర్ రెడ్డి, వెంకటకష్టారెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో పేదల తలరాతలు మారాయి

జనసేన మండల అధ్యక్షుడితో సహా 10 మంది వైఎస్సార్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లంకి నరసింహులు

వాల్మీకిపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలతో పేద ప్రజల తలరాతలు మారాయని వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లంకి నరసింహులు అన్నారు. సోమవారం మండలంలోని చింతపర్తిలో జనసేన వాల్మీకిపురం మండల అధ్యక్షుడు మండెం కిషోర్‌తో సహా అనుచరులు గౌతమ్, అరవింద్, సుధీర్, ప్రేమ్‌కుమార్, చరణ్, నరసింహ, శీన, గోవర్ధన్, వినయ్, తరుణ్, రాహుల్ తదితరులు వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లంకి నరసింహులు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లంకి నరసింహులు వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లంకి నరసింహులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి నవరత్నాల ద్వారా ప్రజలకు నేరుగా పథకాలను వారి ఖాతాల్లో జమ చేస్తూ.. ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారన్నారు. ఇ కార్యక్రమంలో నాయకులు ఓరుగంటి రమేష్, లక్ష్మీనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, ఫారుఖ్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

మదనపల్లె : మండలంలోని కోళ్లబైలు గ్రామ సర్వేనెంబర్.617/2,4లోనూ, 529 పార్ట్‌లో 145 సెక్షన్ అతిక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్‌కు, భగత్‌సింగ్ చేనేత కార్మిక సేవాసంఘం కార్యదర్శి మేజారిమురళీధర్ వినతిపత్రం అందించారు. సోమవారం మదనపల్లె పర్యటనకు వచ్చిన జేసీ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్‌ను కలిసి కోళ్లబైలు పంచాయతీలో జరుగుతున్న అక్రమనిర్మాణాలను ఆయన దృష్టికి తెచ్చారు. సర్వేనెంబర్.617/2,4, 529 పార్ట్‌లోని ఖాళీస్థలాలకు సంబంధించి భగత్‌సింగ్ చేనేత కార్మిక సేవాసంఘం సభ్యులు హైకోర్టు ఆర్డర్‌లో వేసిన కేసుపై ఆర్డర్‌ను రెవెన్యూ, పోలీసులు అమలుపరుస్తున్నారన్నారు. దీనిపై నీరుగట్టువారిపల్లెకు చెందిన పి.హరివర్ధనమ్మ(డాక్టర్.అరుణ) బోగస్‌పత్రాలతో సమస్యలు సృష్టించడంతో 5.11.2019 నుంచి 5.6.2023 వరకు 145 సెక్షన్ అమలుచేశారన్నారు. అప్పటి నుంచి కోళ్లబైలులో 1 నుంచి 117 ప్లాట్లు వరకు ఎలాంటి నిర్మాణాలు జరుపకుండా పెండింగ్‌లో ఉంచడం జరిగిందన్నారు. ప్రస్తుతం వై.రాధమ్మ, భర్త మునస్వామి అనే పేరుతో బోగస్ పట్టా సృష్టించి, వై.శ్రీనివాసులు అనే వ్యక్తి ప్లాటు నెం.41కి 2010లో పనిచేసిన తహసీల్దార్ సంతకాలతో మూడురకాల పట్టాపేపర్లను సృష్టించి అక్రమనిర్మాణం చేస్తున్నాడన్నారు. వీఆర్వో జయరామిరెడ్డి, సర్వేయర్ ప్రణీత్ రెడ్డి తదితరులు అభ్యంతరాలు చెపుతున్నప్పటికీ పి.హరివర్ధనమ్మ అలియాస్ డాక్టర్.అరుణపై సర్వే నెంబర్లకు చెందిన స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేస్తోందన్నారు.

రైతు సమస్యలను ఆలకించండి

– బ్యాంకు మేనజర్‌కు విన్నపం

పెద్దతిప్పసముద్రం: మండలంలోని కందుకూరు సప్తగిరి గ్రామీణ బ్యాంకు పరిధిలోని రైతులు సోమవారం బ్యాంకు మేనేజర్ జే.రంగాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బ్యాంకు పరిధిలో వేలాది మంది ఖాతాదారులుగా ఉన్నా వారిలో 80 శాతం రైతులు వ్యవసాయ పంట రుణాలు పొందామన్నారు. బ్యాంకులో తీసుకున్న పంట రుణాలకు వడ్డీ మాత్రమే చెల్లించి రెన్యూవల్ చేయాలన్నారు. మిగిలిన అన్ని బ్యాంకుల్లో కూడా ఇదే పద్ధతి కొనసాగుతోందని, ఇక్కడ మాత్రం అసలు, వడ్డీ చెల్లించాలని చెబుతున్నారన్నారు. వడ్డీ చెల్లించి రెన్యూవల్ చేసుకునే సదుపాయం కల్పించాలని చేయాలని మేనేజర్‌కు సొసైటీ బ్యాంకు మాజీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ ఉంగరాల శివన్న, ఎంపీటీసీ కేశవ్, బీవీ సుబ్బరాం తదితరులు సంఘీభావం తెలిపారు.

హెల్పింగ్‌మైండ్స్ సంస్థ సేవలు ప్రశంసనీయం

మదనపల్లె సిటీ: హెల్పింగ్‌మైండ్స్ సంస్థ సేవలు ప్రశంసనీయమని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు అన్నారు. సోమవారం స్థానిక శ్రీకృష్ణ కళ్యాణ మండపంలో హెల్పింగ్‌మైండ్స్ 11వ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఆయన మాట్లాడుతూ నలుగురితో ప్రారంభించి నేడు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం రవీంద్రతాగూర్ చిత్రపటాన్ని అందజేశారు. సంస్థ వ్యవస్థాపకులు అబూబక్‌సిద్దిక్ మాట్లాడుతూ 11వ వార్షికోత్సవ సందర్భంగా ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్సు సేవలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ప్రకాష్, ఇమ్రాన్, హరి, సునిల్, పురుషోత్తం, రూపక్, కిరణ్,పవన్, బాచి తదితరులు పాల్గొన్నారు.

31 కర్ణాటక మద్యం బాక్సులు స్వాధీనం

ములకలచెరువు: రెండు కేసుల్లో ఒక కారు, ఒక ద్విచక్రవాహనంతో సహా 31 కర్ణాటక మద్యం బాక్సులు స్వాధీనం చేసుకొని ఐదుగురు నిందిదితులను అరెస్టు చేసినట్లు సీఐ తమ్మిశెట్టి మధు సోమవారం తెలిపారు. రెండు కేసులకు సంబంధించి నిందితులను రాత్రి ములకలచెరువు సర్కిల్ కార్యాలయంలో అరెస్టు చూపించారు. సీఐ కథనం మేరకు వివరాలు... ములకలచెరువు ఎస్ఈబీ పోలీసులతో కలిసి ఈ దాడులు నిర్వహించినట్లు చెప్పారు. ముందస్తు సమాచారంతో ములకలచెరువు మండలం గూడుపల్లె క్రాస్ వద్ద ఎస్ఐ తిప్పేస్వామి తమ సిబ్బంది, ఎస్ఈబీ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక కారు 21 బాక్సుల కర్ణాటక మద్యంతో పట్టుబడినట్లు చెప్పారు. మద్యంను స్వాధీనం చేసుకొని ముగ్గురు నిందితులను అరెస్టు చేశామన్నారు. తంబళ్లపల్లె మండలం జుంజురపెంటకు చెందిన కె. ప్రతాప్(29), కె.గణేష్(24), గోపిదిన్నెకు చెందిన ఎం.వెంకటరమణారెడ్డి(45)లను అరెస్టు చేశారు. మరో కేసులో పీటీయం మండలం గోళ్లపల్లె వద్ద పీటీయం ఎస్ఐ రవీంద్రబాబు తనసిబ్బంది, ఎస్ఈబీ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్రవాహనంలో కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి 10 కేసుల మద్యం స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఎన్నికల స్ట్రాంగ్‌రూమ్, డీఆర్సీ సెంటర్ పరిశీలన


డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ ఏర్పాట్లపై సూచనలిస్తున్న జేసీ ఫర్మాన్‌అహ్మద్

మదనపల్లె : సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా మదనపల్లె నియోజకవర్గానికి సంబంధించి పట్టణంలోని జెడ్పీహైస్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్స్, డీఆర్సీ సెంటర్‌ను జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్ పరిశీలించారు. సోమవారం నియోజకవర్గ ఎన్నికల అధికారి హరిప్రసాద్, డీఎస్పీ ప్రసాదరెడ్డి, ఏఈఆర్వోలు మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తహసీల్దార్ రమాదేవితో కలిసి కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు భద్రత తదితర అంశాలపై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈవీఎంల భద్రతకు అవసరమైన స్ట్రాంగ్ రూముల ఏర్పాటును పరిశీలించి, చేయాల్సిన ఏర్పాట్లపై సిబ్బందికి సూచనలిచ్చారు. అలాగే ఎన్నికల నిర్వహణకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించారు. డీఆర్సీ సెంటర్‌లో మౌలికసదుపాయాలు, సీసీ కెమెరాల పనితీరు, ఎలక్ట్రిసిటీ, స్ట్రాంగ్ రూముల భద్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఓటరులిస్టులో తమ పేరు, తాము ఓటువేయాల్సిన పోలింగ్ కేంద్రాన్ని ముందే చూసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదుచేసుకోవాలని, ఏప్రిల్ 14వరకు నమోదుకు అవకాశం ఉందన్నారు. ఓటరుగా నమోదవడమే కాకుండా తప్పనిసరిగా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ సారి ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ అస్లాం, టూటౌన్ సీఐ యువరాజు, డివిజనల్ సర్వేయర్ కృష్ణమూర్తి, పూర్ణ, టీపీఎస్ జగదీశ్వర్‌రెడ్డి, ఆర్‌ఐ రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాల అభివృద్ధి

– ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


కలికిరి టి.బి.రోడ్డు ఏరియాలో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలికిరి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల సమగ్రాభివృద్ధి జరుగుతుందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రం పరిధిలోని టి.బి.రోడ్డు, ఏ.ఎస్.ఆర్ కాలని, రామ్ నగర్ కాలని, మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో ఎమ్మెల్యే చింతల ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన హామీలలో 99 శాతం హామీలను నెరవేర్చిన సీఎం జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ ధైర్యంగా ప్రజల ముందుకు వచ్చి మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటేనే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని అడుగుతున్నారని, అటువంటి జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ సతీష్ రెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు రత్నశేఖర్‌రెడ్డి, శివాజీ, సర్పంచ్ వెంకటరెడ్డి, నాయకులు ఎస్టీడి హరి, సాయి శరణ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎస్‌పీఎస్ అల్తాఫ్, హనీఫ్, రాహుల్‌చక్రవర్తి రెడ్డి, ఖాదర్‌వల్లి, చంద్రశేఖర్‌రెడ్డి, బాబురెడ్డి, ఇస్తియాక్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి పట్టం కడదాం

వాల్మీకిపురం: నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వాలని మాజీ జడ్పీటీసీ చింతల శివానంద రెడ్డి, చింతల సాయిక్రిష్టారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చింతపర్తిలో ఇంటింటి వెళ్లి కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో సంక్షేమాన్ని, అభివృద్ధిని అందించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుంచిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. 98శాతం హామీలను అమలు చేశారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి రెండేళ్లలో కరోనాతో ఇబ్బందులను ఎదుర్కొన్నా అభివృద్ధి, సంక్షేమాన్ని ఎక్కడా విస్మరించలేదన్నారు. ప్రజా సంక్షేమ పాలనను అందించిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డి దేనని సామాజిక, న్యాయానికి పెద్దపీట వేసిన ఘనత కూడా ఆయనదేనన్నారు. అవినీతికి తావులేకుండా సంక్షేమ పాలన అందించిన ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలన్నారు. ప్రతి ఓటరు ఫ్యాన్ గుర్తుపై ఎంపి, ఎమ్మెల్యేలకు రెండు ఓట్లు వేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు వెంకట్రమణ, కిరణ్ కుమార్, నాయకులు ఓరుగంటి రమేష్, లక్ష్మీనారాయణరెడ్డి, మోహన్ రెడ్డి, ఫారుఖ్, నల్లంకి నరసింహులు, ప్రియరంజన్ రెడ్డి, వెంకట్రమణ రెడ్డి, సుధాకర, మెంబరు శీన, రెడ్డి సుబ్రహ్మణ్యం, ధనుంజయ్ రెడ్డి, శీన, విజయ్, రవి, చెంగల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

146 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా




ములకలచెరువు: ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు, గుర్రంకొండలో.. , రామసముద్రం: మూగవాడిలో..

ములకలచెరువు: మండలానికి చెందిన గ్రామ వలంటీర్లు పెద్ద ఎత్తున సోమవారం రాజీనామా చేశారు. మండలంలోని 16 పంచాయతీల్లో 212 మంది వలంటీర్లు ఉండగా ఒక్కరోజే 146 మంది రాజీనామా చేశారు. వారి రాజీనామా పత్రాలను ఎంపీడీఓ పోలప్పకు అందజేశారు. బురకాయల కోట - 11, సెంట్రల్‌స్కూల్ - 6, చౌడసముద్రం - 9 , గూడుపల్లి - 8, కాలువపల్లి - 12, మద్దినాయునిపల్లి1 - 12, మద్దినాయునిపల్లి2 - 6, ములకలచెరువు1 -18, ములకలచెరువు2 - 9, పెద్దపాళ్యం - 7, సోంపల్లి1 -18, సోంపల్లి2 - 8, చౌడసముద్రం -10, వేపూరికోట - 12 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తమవంతు మద్దతు తెలపడానికి రాజీనామా చేసినట్లు తెలిపారు.

62 మంది రాజీనామా

తంబళ్లపల్లె: మండలంలో సోమవారం 62 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా చేశారు. సోమవారం ఎంపీడీఓ కృష్ణమూర్తికి ఎద్దులవారిపల్లె సచివాలయం పరిధిలో 10 మంది, కోటకొండ 11 , కుక్కరాజుపల్లె 7 , చేలూరివాండ్లపల్లె 3, రేణుమాకులపల్లె 11, గోపిదిన్నె, 8, గుండ్లపల్లె 4, తంబళ్లపల్లె 1, కన్నెమడుగు ఏడుగురు గ్రామ వలంటీర్లు రాజీనామా పత్రాలను సమర్పించారు. వారు మాట్లాడుతూ 2019 ఆగస్టు నుంచి వలంటీర్ల వ్యవస్థతో ద్వారా ప్రభుత్వ పథకాలను అర్హులకు ఇంటింటికీ చేరవేస్తూ సేవలు అందించామన్నారు. టీడీపీ నాయకులు వలంటీర్లపై ఈసీకి ఫిర్యాదు చేసి పెన్షన్ పంపిణీలో వలంటీర్లను పక్కన పెట్టడం బాధాకరమన్నారు.

టీడీపీ నేతల తీరుతో ..

గుర్రంకొండ: వలంటీర్లపై టీడీపీ నాయకులు వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ మండలంలోని అమిలేపల్లె, మర్రిమాకులపల్లె గ్రామానికి చెందిన 16 మంది వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. సోమవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయానికి చేరుకొన్న వలంటీర్లు తమ రాజీనామ పత్రాలను ఒకొక్కరుగా ఎంపీడీఓ జగదీశ్వర్‌రెడ్డికి సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవలందిస్తున్న తమపై టీడీపీ నాయకులు లేనిపోని విమర్శలు చేయడం బాధాకరమన్నారు. తమపై కక్ష గట్టి వేధించడం తగదన్నారు. టీడీపీ నాయకుల తీరును నిరసిస్తూ రాజీనామాలు సమర్పించామన్నారు. జగనన్న చేసిన సేవలను, మంచి పనులను ఇక ధైర్యంగా ప్రజల్లోకి తీసుకెళతామన్నారు.

చీకటపల్లి వలంటీర్లు రాజీనామా

కలికిరి: మండలంలోని చీకటిపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన ఐదుగురు వలంటీర్లు సోమవారం రాజీనామా పత్రాలను కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా రాజకీయాలకతీతంగా సేవలందిస్తున్న వలంటీర్లపై ప్రతి పక్షనాయకులు చిన్నచూపు చూడటంతో పాటు బెదిరింపులకు గురిచేస్తూ బ్లాక్ చేయడంపై మనస్తాపంతో పదవులకు రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. వలంటీర్లు సునీల్, వెంకటేష్, సునీల్, రాజేష్, భారతి, గంగాధర్ పాల్గొన్నారు.

రామసముద్రంలో..

రామసముద్రం: రామసముద్రం మండలం మూగవాడి , కుదురుచీమనపల్లి పంచాయతీ వలంటీర్లు రాజీనామా చేశారు. 25 మంది వలంటీర్లు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.టీడీపీ నాయకుల కుట్రతో పెన్షన్ పంపిణీతో సహా సంక్షేమ పథకాలను ఇంటికి తిరిగి పంపిణీ చేయకుండా వలంటీర్లను అడ్డుకోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు.